# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

గురువారం
1 జనవరి 2026







## మొలకెత్తని సబ్సిడీ మక్క

### ఆవేదనలో రైతాంగం

**మహాదేవపూర్ డిసెంబర్ 31,(నినాదం):**

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మక్క(మేజ్) మొలకెత్తకపోవటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఒక ప్యాకెట్ కు 920 రూపాయల కు అందించిన మక్క మొలకెత్తకపోవడంతో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు మేసినేని రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రవీందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వం అందిస్తున్న మక్క గత నెల 17న వ్యవసాయ శాఖలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ సంస్థకు చెందిన సిటీ 4260 రకాన్ని 920 రూపాయలకు కొనుగోలు చేశానని, దానికి సంబంధించి బిల్లు లాంటిది ఎలాంటిది తమకు అందివ్వలేదని తెలిపారు. కాగా అదే రోజు మక్కను భూమిలో నాటానని పది రోజుల లోపల మొలకెత్తాల్సి ఉండగా అది మొలకెత్తుకపోవటంతో వ్యవసాయ అధికారులను సంప్రదించానని వివరించారు. పరిశీలించి ప్రభుత్వానికి లేఖ రాస్తామని వారు వచ్చి చూస్తారని అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్పారని ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలే నకిలీవి కావడంతో తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా అందించే వాటికి కూడా రసీదు ఇవ్వకుండా అధికారులు మభ్యపెడుతున్నారని వెంటనే తనకు జరిగిన నష్టాన్ని అందించాలని ఆయన అధికారులను కోరారు. ఈ విషయమై మహాదేవపూర్ వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి వివరణ కోరడానికి ఫోన్ ద్వారా సంప్రదించగా ఆమె ఫోను లిఫ్ట్ చేయకపోవడం గమనార్హం.



## వేముల సుభాష్ జన్మదిన వేడుకలు

**బుగ్గారం, డిసెంబర్ 31 (నినాదం)**

బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం నాడు అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్ పాల్గొని సుభాష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు తదనంతరం మాట్లాడుతూ వేముల సుభాష్ జననేత అని పేద ప్రజల అభివృద్ధి కోరుకునే నాయకుడు అని అన్నారు .ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు నక్క రాజవ్వ రాజయ్య, పంచిత ధర్మరాజు గట్టు గంగారాం, ఉపసర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్,వార్డు మెంబర్లు పలు హోదాల నాయకులు పాల్గొన్నారు



## ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయండి

**చింతపల్లి, డిసెంబర్ 31 (నినాదం)**

ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 18వ తేదీన జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో పల్లపు లక్ష్మయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అమరజీవులైన సిపిఐ కార్యకర్తలకు, కామ్రేడ్ పాక హనుమంతు, కామ్రేడ్ హిడ్మా లకు ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు.అదేవిధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన సిపిఐ పార్టీ సభ్యత నమోదుకు సభ్యత్వ కార్డులు గ్రామ శాఖ అధ్యక్షులకు అందజేసి గ్రామ గ్రామాన సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ఉపసర్పంచ్ , వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పాండురంగారావు , మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజాలరావు ,మండల కార్యవర్గ సభ్యులు మల్లోజు శేఖరా చారి, కొడిదాల వెంకటయ్య, వేముల బుచ్చయ్య , షేక్ శంశోద్దిన్ , పార్టీ సభ్యులు బాదం మల్లేష్, కంబాలపల్లి లక్ష్మయ్య, ముస్కు వెంకటయ్య, వెంకటయ్య, జోగు శ్రీరాములు, మల్గం నరసింహ, ఇద్ది రాములు, వింజమూరి నరసింహ, నల్లగాసు నరసింహ, ముదిగొండ లక్ష్మయ్య, యాచారం శ్రీశైలం, కానూరు వీరయ్య, కుర్మేటి రాములు, జల్లెల వెంకటయ్య, గొడ్డేటి నరసింహ, గ్యార పరశురాములు, కోడిదూటి సైదులు, మాధగోని యాదయ్య , పోలే లాలయ్య, గుణమోని రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించుకోవాలి

### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ/అనంతగిరి (నినాదం):**



ప్రశాంతమైన వాతావరణం లో 2026 న్యూ ఇయర్ వేడుకలను అనంతగిరి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు జరుపుకోవాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.... 2026 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలగాలని కిషోర్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని. "కాల ప్రవాహంలో ఎదురొచ్చే మంచి చెడులను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ.. ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలని అన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### బిఆర్ఎస్ బిజెపి వాళ్ళు అధికారం కోల్పోయి ప్రజలకు దూరమైనారు
### బిఆర్ఎస్ హయాంలో కొండగట్టు దేవాలయానికి ఒక్క రూపాయి నిధులు తీసుకువచ్చినా నేను రాజకీయాలనుండి తప్పుకుంటాను
### రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్ గా, ఇరిగేషన్ హబ్ గా మారనుంది.
### చొప్పదండి ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం



**కరీంనగర్,డిసెంబర్ 31(నినాదం)**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు, పలువురు నాయకులతో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ, మేము ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన ఆరోగ్య అంటీలను 80శాతం వరకు అమలు చేస్తున్నాం మహిళలందరికీ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు తోపాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగింది గతంలో 500 రైతు భరోసా ఇస్తే 1000 రూపాయలు అదనంగా చేసి రైతు భరోసా ఇచ్చి రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ ఉద్యమంలో భాగంగా నీళ్లు నిధులు నియామకాల లో అన్యాయం జరుగుతుందని చెప్పిన కేసీఆర్ వారి పాలనలో వీటి అమలు విషయం విస్మరించినప్పటికీ మేము అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే 60 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగులను ఆదుకుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పేదవాడికి ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు, మా ప్రభుత్వం ఏర్పడి అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజేయడంతో పాటు ధనవంతులు శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని అందజేసి ప్రతి పేదవాడి కడుపు నింపుతున్నాం ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా ఏ పేదవాడికి ఒక ఇల్లు కట్టించింది లేదు, ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గంలో దాదాపు 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడం జరిగింది ఇందులో 80 శాతానికి పైగా నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు కూడా చేసుకున్నారు. ఇది మా చరిత్ర, ఇదంతా మేము చేసిన అభివృద్ధి సంక్షేమానికి నిదర్శనం. మేము ఈ విధమైన ప్రజా పాలన చేస్తుంటే బి, బిజెపి నాయకులు కళ్ళు లేని కబోదుల్లాగా కొన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రభుత్వంపై అడ్డదిడ్డంగా ఇష్టం వచ్చినట్లుగా దుష్ప్రచారాలు చేయడానికి ప్రజలు గమనిస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో వారి కుటుంబంలో ఇద్దరు మంత్రులు ఒక రాజ్యసభ సభ్యుడు ఒక ఎమ్మెల్సీ ఉన్నప్పటికీ అధికారం కోల్పోయిన నాటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్కరోజు ప్రజా సమస్యల గురించి మాట్లాడింది లేదు, అసెంబ్లీలో కూర్చోవడానికి కూడా నామోషీగా ఫీల్ అవుతున్నారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం, పరిపాలన అనుభవమున్న కేసీఆర్ మాకు సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కెసిఆర్ ను కోరినప్పటికీ మొన్నటి అసెంబ్లీ సమావేశాలకు హాజరైన కేసీఆర్ ప్రజా సమస్యల గురించి రాష్ట్రం గురించి మాట్లాడుతారని ప్రజలందరూ వేచి చూస్తుంటే కేవలం రెండు నిమిషాలు హాజరు వేసుకొని వెళ్లిపోయారు, ఇంతటి దౌర్భాగ్యపు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఈ దేశంలో ఎక్కడ ఉండరు.మరో ఒకటి రెండు మాసాలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పల్లెల్లో ఇచ్చిన తీర్పు కంటే రెట్టింపుగా మాకు అనుకూలంగా ఫలితాలు రానున్నాయి. తెలంగాణలో మెజారిటీ మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది, ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం, జిల్లాలో మెజారిటీ మున్సిపల్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలవబోతుంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన ఘనకార్యలతో పాటు రెండేళ్ల పాలనలో మా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళతాం. మా చొప్పదండి నియోజకవర్గం లో గత పది సంవత్సరాలలో పాలనను పూర్తిగా గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించినారు, నారాయణపూర్ ట్యాంక్ కు సంబంధించి 43 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉండగా 10 సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందిన నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో ఇటీవల 23 కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగింది, వారం రోజుల్లో మరో 20 కోట్ల రూపాయలు విడుదల చేయించి నిర్వాసితులందరికి న్యాయం చేయడంతో పాటు ప్రాజెక్టు పూర్తి చేస్తాం. ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవాలయానికి ముఖ్యమంత్రి హోదాలో రెండుసార్లు వచ్చిన కేసీఆర్ గురించి, నాయకుడు వచ్చాడు గాని నయా పైసా రాలేదు అని మా ప్రజలు నవ్వుకుంటున్నారు. కొంతమంది బిఆర్ఎస్ నాయకులు దేవుని దగ్గర అబద్ధాలు చెబుతున్నారు. బిఆర్ఎస్ హయాంలో కొండగట్టు దేవాలయానికి ఒక్క రూపాయి నిధులు తీసుకువచ్చినా నేను రాజకీయాలనుండి తప్పుకుంటాను అని ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కలిసి కొండగట్టు అంజన్న మీ ఆరాధ్య దైవమని ఈ దేవాలయానికి మీరు కొంత సహాయం చేయాలని కోరడంతో పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కు నేను లేఖలు రాయడం, దానికి అనుగుణంగా ప్రయత్నాలు చేయడం ద్వారా కొంత ఆలస్యమైనప్పటికీ పవన్ కళ్యాణ్ గారు స్పందించి దాదాపు 36 కోట్ల రూపాయలు కొండగట్టు ఆలయానికి కేటాయించినారు, 100 గదుల వసతి గృహంతో పాటు మాల విరమణ మండపం కట్టిస్తామని హామీ ఇచ్చినారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన పవన్ కళ్యాణ్ కు, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జనవరి 3వ తేదీన పవన్ కళ్యాణ్ గారితో కలిసి 100 గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరుగుతుంది మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండగట్టు అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, పూర్తిస్థాయి ప్రణాళిక తీసుకురావాలని ఆదేశించడం జరిగింది పక్కా ప్రణాళిక, మాస్టర్ ప్లాన్ తో ముఖ్యమంత్రి ని కలుస్తాం, కొండగట్టు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పక్షాన చేయవలసిన అన్ని కార్యక్రమాలను చేపడతాం. కొండగట్టు అభివృద్ధికి మేము ఏమో చేశామని మాట్లాడే బిఆర్ఎస్ నేతలు, ప్రజలకు ఏం చేశారో, నిరుద్యోగులకు ఏం చేశారో, రైతులకు ఏమి చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలి,మరో మూడు సంవత్సరాలలో చొప్పదండి నియోజకవర్గాన్ని ఒక మోడల్ హబ్ గా రాష్ట్రంలో చర్చించుకునే విధంగా తీర్చి దిద్దబోతున్నాం అని అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్, బానోతు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, పురం రాజేశం, ముత్యం శంకర్ గౌడ్,పత్తి మధుకర్ రెడ్డి, వెన్నం రజిత రెడ్డి, పంజాల కృపాసాగర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్నా సింగ్, రొళ్ల సతీష్, మిరాజ్, మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వర్షపు నీటి సమస్యలపై శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలి



### పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ లో వర్షాకాలంలో డిఫెన్స్ ఏరియా నుంచి వచ్చే వర్షపు నీరు వరదలా ప్రవహించి బ్యాంకు కాలనీ, ఎం.ఎన్. రెడ్డి నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్ (ఫేజ్–1 & 2), దత్తాత్రేయ నగర్, వాజ్‌పేయి నగర్, ద్వారకా నగర్, ప్రసూనా నగర్, శ్రీనివాస్ నగర్ (ఫేజ్–1, 2, 3 & 4), అంబేద్కర్ నగర్ ఫస్ట్ అవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్ (ఫేజ్–1 & 2), వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్ & వెస్ట్), రాఘవేంద్ర కాలనీ, శివారెడ్డి నగర్, సాయి నగర్, వివేకానంద నగర్, న్యూ మాణిక్య నగర్ ప్రాంతాల్లోకి చేరి ఇళ్లలోకి కూడా నీరు ప్రవేశించడంతో ప్రజలు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక కాలనీ వాసులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి దృష్టికి తెచ్చారు.ఈ విషయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు వివరించడంతో స్పందించిన ఈటల రాజేందర్ కాలనీ ప్రజలతో కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని, అలాగే శాశ్వత నివారణ చర్యలు అమలు చేసి త్వరలోనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్, శ్రీరామ్ నగర్ రోడ్ నుంచి డైరీ ఫామ్ రోడ్ వరకు రోడ్డు కనెక్టివిటీ అవసరమని 131 డివిజన్ అధ్యక్షులు కట్టా కుమార్, కాలనీ వాసులు తెలియజేయగా, డిఫెన్స్ ఏరియాలో గతంలో తెరిచి ఉండి ప్రస్తుతం మూసివేసిన కనెక్టింగ్ రోడ్డును ఈటల రాజేందర్ పరిశీలించారు. ఆ రోడ్డును తిరిగి తెరిస్తే సమస్య త్వరగా పరిష్కారమై, వర్షాకాలంలో కూడా అనేక కాలనీల ప్రజలకు, స్థానికులకు సులభమైన, సురక్షిత రాకపోకలు అందుబాటులోకి వస్తాయని కాలనీ వాసులు వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సుచిత్ర రైల్వే స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు. ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అంశాలపై అక్కడి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్,డివిజన్ కి సంబంధించిన కాలనీల అధ్యక్షులు సుధాకర్ గౌడ్,గోపిక్రిష్ణ చారీ,నర్సింహా రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వేణు గోపాల్,శంకర్,సంపత్ గౌడ్,నారాయణ,సతీష్ చక్రవర్తి,మహేష్,సతీష్,శంకర్, ఉమాపతి,పెంటయ్య,సుధాకర్ రెడ్డి,ఎశ్వంత్,రాంచందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మాణిక్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,నందు గౌడ్,శ్రవణ్ బోస్,శ్రీకాంత్,మహేష్,శ్రవణ్,శ్యామ్,శివ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యూరియా యాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 31 (నినాదం):**



రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యూరియా యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ నరసింహారావు డీలర్లకు సూచించారు. బుధవారం ఆయన చిట్యాలలో గ్రోమోర్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా యాప్ పై రైతులకు ఎంతవరకు అవగాహన ఉందో తెలుసుకోవడంలో భాగంగా రైతులతో నేరుగా యూరియా యాప్ ద్వారా బుకింగ్ చేసే విధానం, సేఫ్ టు బై సేఫ్టీ ప్రాసెస్ ను అడిగి తెలుసుకున్నారు. యాప్ ద్వారా రైతులకు పారదర్శకత, అకౌంటు ఆధారిత యూరియా సరఫరా జరుగుతున్నదని రైతులకు వివరించారు. గ్రోమోర్ సెంటర్ అందిస్తున్న సేవలను తెలుసుకొని అభినందించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ రత్నం, సునీల్, గ్రోమోర్ సెంటర్ మేనేజర్ శేషన్న , అధికారులు ఉన్నారు.

## మరిపెడ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి



**దోర్నకల్/మరిపెడ డిసెంబర్ 31(నినాదం)**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామ పంచాయతీ అభివృద్ధికై పరితపించే నాయకురాలు గ్రామ సర్పంచ్ నా రెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి మరిపెడ మండల ప్రజలకు,అధికారులకు, నాయకులకు,శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకొని,కొత్త ఆలోచనలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలని కోరారు.

## తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడే వ్యక్తి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

### మాజీ మంత్రి హరీష్ రావు ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి
### ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ

**కోదాడ, డిసెంబర్ 31 (నినాదం)**



మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై మాజీమంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఉమ్మడి నల్లగొండ జిల్లా మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణ గోదావరి జిల్లాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం కంటే టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అన్యాయం ఎక్కువని ఆయన అన్నారు. ఏపీ ప్రతిపాదించిన పోలవరం బనక చర్ల ప్రాజెక్టుకి కేంద్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని బి ఆర్ ఎస్ నేత మాజీమంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినాడు ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కోరుతూ ఇప్పటికే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తు చేశాడు. ఈ పిటిషన్ జనవరి 5న విచారణకు రానున్నదని ఆయన తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల జరుగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన ఖండించాడు. ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ఆవులలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కీలకపాత్ర పోషించారన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల విషయంలో నిరంతరం పోరాడే వ్యక్తి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు.. అటువంటి వ్యక్తిపై విమర్శలు తగవున్నారు

## ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు

### ప్రజా ప్రభుత్వం మాట ఇస్తే తప్పుదు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
### కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి కల్లూరు మండలంలో రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం)**

రాష్టం లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం.. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడి సొంతింటి కలను ఈ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కల్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడు తూ.. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరం గా తీసుకెళ్తున్నామని వివరించారు. ఇప్పటికే తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, లబ్దిదారులు నిర్మించుకునే ఇంటిస్థాయిని బట్టి ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తున్నామన్నారు. వచ్చే ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రి యను ప్రారంభిస్తామని కీలక ప్రకటన చేశారు.గ్రామాల సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికా బద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగం గానే నారాయణపురం పేరువంచ (రూ. 2 కోట్లు), నారాయణపురం– రామకృష్ణపురం (రూ. 4 కోట్లు), పేరువంచ – కుప్పనకుంట్ల (రూ. 7 కోట్లు), కొత్త నారాయణపురం – ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ (రూ. 2 కోట్లు) వరకు బీటీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వంద శాతం ప్రతి పల్లెకు మౌలిక వసతు లు కల్పించే వరకు విశ్రమించేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే 25 లక్షల మంది రైతన్నలకు రూ. 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేసి అండగా నిలిచామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబి య్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు గురుకుల విద్యా ర్థుల డైట్ చార్జీలను 40 శాతం పెంచి విద్యా రంగానికి పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకుబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసా య అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, తహసీల్దార్ సాంబశి వుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# టివిఆర్ విద్యాసంస్థలో వేడుకగా భిన్నత్వంలో ఏకత్వం వేడుకలు

**సంప్రదాయ వస్త్రధారణలో అలరించిన చిన్నారులు**
**పాట్ లక్ లంచ్ ఏర్పాటు చేసిన విద్యార్థులు**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం) :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీక ృష? రెడ్డి ఆధ్వర్యంలో వేడుకగా భిన్నత్వంలో ఏకత్వం అని తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అపురూప కాలనీలోని టివిఆర్ మోడల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒకటి నుండి మూడవ తరగతి వరకు విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ భారతీయత కళావైభవాన్ని ప్రదర్శించే తీరు పలువురిని ఆకట్టుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం కార్యక్రమం ద్వారా వేషధారణ లో భారతదేశంలోని రాష్ట్రాలు వారి వారి ప్రాంతీయ వేషధారణ లో గొప్పతనాన్ని గురించి ఏకపాత్రాభినయం ద్వారా విభిన్న ప్రాంతీయ భావాలను తెలియపరుచడం గమనార్హం అని కొనియాడారు. ఈ వేడుకలలో 7 నుండి 10 సంవత్సరాలు వయసు చిన్నారులు ప్రదర్శించడం హర్షనీయమని అందుకు తరగతి ఉపాధ్యాయులు తీసుకున్న శ్రద్ధ, చిన్నారులకు దేశభక్తిని, ఐకమత్యాన్ని నేర్పించిన ఉపాధ్యాయ బ ృందాన్ని మేనేజింగ్ డైరెక్టర్ వంశీక ృష? రెడ్డి అభినందించారు. విద్యార్థి దశ నుండే దేశభక్తిని ఐకమత్యాన్ని చాటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి చైతన్యవంతులు చేయడం టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యా విధానంలో ఒక భాగం అని తెలిపారు. అనంతరం 1 వ తరగతి నుండి10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాట్ లక్ " లంచ్ ఏర్పాటు చేసి ఐకమత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ డైరెక్టర్ అరుణ కుమారి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపల్ జయరాజ్,ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు.
భిన్నత్వంలో ఏకత్వం అనే భారత దేశ ఔన్నత్యాన్ని చాటిన చిన్నారులను టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి లు అభినందించారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# ఉప్పల్ జోనల్ కమిషనర్‌ని కలిసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు



**కాప్రా, డిసెంబర్ 31 ( నినాదం ) :**జీహెచ్ఎంసీ ఉప్పల్ జోనల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాధిక గుప్తా ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్పొరేటర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఉప్పల్ జోనల్ కార్యాలయంలో జడ్సీ రాధిక గుప్తాను చర్లపల్లి, ఉప్పల్, కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, స్వర?రాజు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం గురించి వివరించడమే కాకుండా ఇక్కడలో ఉన్న ప్రధాన సమస్యలు, చేపట్టాల్సిన అభివ ృద్ధి పనుల గురించి జడ్సీ ద ృష్టికి తెచ్చారు.అన్ని రకాల సమస్యలను అభివ ృద్ధి పనులను చేపడుతూ అందరం సమన్వయంతో పని చేస్తూ పరిష్కరించుకుందామని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉపవాస దీక్షితులకు అన్న ప్రసాద వితరణ



**అల్వాల్, డిసెంబర్ 31 (నినాదం):** ఆదర్శ వెలోరే అసోసియేషన్ జానకి నగర్ ఓల్డ్ ఆల్వాల్ శ్రీ లక్ష్మి గణపతి దేవాలయం వద్ద, వైకుంఠ ఏకాదశి సందరరేగా ఉపవాస దీక్ష లో పాల్గొన్న భక్తులకు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్న ప్రసాద వితరణ కొనసాగించారు .మంగళవారం రాత్రి భజనలు, కీర్తనలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ డాక్టర్ హరిబాబు, లారెన్స్ ,సత్య శీలం, అయ్యగారి శ్రీనివాస్ ,డి ఎస్ ఎన్ శర్మ, నరహరి, శ్రీశైలం ,రామమూర్తి, మాధవి శర్మ ,సునీత, భువనేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : ఏఐటీయూసీ

**రాజేంద్రనగర్ డిసెంబర్ 31 ( నినాదం) :** జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ క ృష?మోహన్ రెడ్డికి కార్మికుల సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ నూతనంగా నర్సింగి సర్కిల్ ని ఏర్పాటు చేయడంతో గురువారం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ఎం శంకరయ్య, గండిపేట్ మండలం ఏఐటిసియు సీనియర్ నాయకులు ఎం.బాబురావు, గండిపేట్ ఏఐటియుసి మండల కౌన్సిల్ సభ్యులు డి బాలరాజ్ , శ్రీనివాస్ నాసింగి సర్కిల్ డిప్యూటీ



కమిషనర్ క ృష?మోహన్ రెడ్డి కి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరిస్తూ కొత్తగా ఏర్పాటు చేసిన నార్సింగి సర్కిల్ పరిధిలోనీ 5 డివిజన్ లు, నర్సింగి, కోకాపేట్, నేక్నాపూర్, గండిపేట్, మణికొండ, వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్న అన్ని విభాగాలలో కార్మికులందరికి మున్సిపల్ వేతనాలు కాకుండా జిహెచ్ఎంసి పరిధిలో ఇస్తున్నటువంటి వేతనాలు అమలు చేయాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమీషనర్ కోరడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ గ్రేటర్ కమిషనర్ ద ృష్టికి మీరు ఇచ్చినటువంటి వినతిపత్రాన్ని పంపిస్తానని ఆయన తెలియజేశారని అన్నారు .

# ఘనంగా డాక్టర్ చిక్కుడు అనురాధ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, డిసెంబర్ 31( నినాదం) :** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ సిబీఎం మల్టీ స్పెషలిస్ట్, మేనేజింగ్ డైరెక్టర్, సిబీఎం ట్రస్ట్ చైర్మన్ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు అనురాధ వంశీకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆసుపత్రి ఆవరణలో సిబిఎం ఇంచార్జీ జూలూరి సురేష్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు సిబ్బంది కృష్ణమోహన్, రవి, ప్రమోద్,కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమెకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం డిసెంబర్ 31 ( నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...
నూతన ఉత్తేజంతో ముందడుగు హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు. గడిచిన ఏడాది జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, కొత్త ఆశయాలతో, సరికొత్త లక్ష్యాలతో 2026లోకి అడుగుపెడుతున్న శు భవేళ.. రాష్ట్రం మరింత సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిద్దాం.
**ముఖ్యాంశాలు..** ప్రగతి పథంలో పల్లెలు, పట్టణాలు: నూతన ఏడాదిలో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి పనులతో తెలంగాణ ముందడుగు వేయనుంది.
**సంకల్ప బలం:** ప్రతి ఇంటా సుఖశాంతులు వెల్లివిరియాలని, యువతకు కొత్త ఉపాధి అవకాశాలు లభించాలని ఆశిస్తూ..
**వేడుకల జోరు:** రాష్ట్రవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాలు, ప్రార్థనా మందిరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.
మీరు పంపగలిగే శుభాకాంక్షలు (గ్రీటింగ్స్)
మీరు మీ మిత్రులకు, శ్రేయోభిలాషులకు పంపడానికి కొన్ని
**సందేశాలు:** తెలంగాణ బిడ్డలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు ఈ ఏడాది మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ.. 'కొత్త ఆశలు.. కొత్త ఆశయాలు.. 2026లో మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము. హ్యాపీ న్యూ ఇయర్!""ప్రగతి పథంలో మన రాష్ట్రం, సుఖశాంతులతో మీ కుటుంబం.. ఈ నూతన సంవత్సరం మీకు అదుతేమైన విజయాలను అందించాలి." 'కవిత్వం'
**వచ్చెనమ్మా కొత్త ఏడు..**
తెచ్చెనమ్మా కొత్త వెలుగు! తెలంగాణ గడ్డపై ప్రగతి పరుగు..
అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుందాం సాగు!
?మీరు ఈ సమాచారాన్ని వాట్సాప్ స్టేటస్‌గా లేదా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి ఉపయోగించుకోవచ్చు.
?నేను మీ కోసం నూతన సంవత్సరం శుభాకాంక్షలు.

## పలు అంశాలపై మంత్రులను కలిసిన వ్యవసాయ వర్సిటీ
# టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేతలు

**వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి 500 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి కి వినతి**
**వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు హెల్త్ కార్డులు కేటాయించాలని ఆరోగ్య శాఖ మంత్రికి వినతి**





**మహేశ్వరం, డిసెంబర్ 31 (నినాదం) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బోధన,బోధనేతర ఉద్యోగ సంఘాల నేతలు బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావు, అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహను కలిసి పలు అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందరరేగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివ ృద్ధి కోసం 500 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించాల్సిందిగా వ్యవసాయ శాఖ మంత్రిని ఉద్యోగ సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. నూతన వ్యవసాయ కళాశాల భవనాల నిర్మాణం, మరియు నిర్వహణ, అలాగే విద్యార్థులకు వసతి గ ృహాల నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. ప్రస్తుతం విద్యార్థులకు సరిపడా వసతి గ ృహాలు లేకపోవడం వల్ల గెస్ట్ హౌస్ లలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు ఉద్యోగ సంఘాల నేతలు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ పనిముట్ల పరిశోధన కోసం కేంద్రం ఏర్పాటు, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధన కేంద్రాల ఆధునీకరణ కోసం నిధులు కేటాయించాల్సిందిగా మంత్రిని కోరారు. విశ్వవిద్యాలయం పరిధిలో నూతన ప్రయోగశాలల ఏర్పాటు, అలాగే క ృత్రిమ మేధా ల్యాబ్ లో పరికరాలు, నిర్మాణం కోసం అభివ ృద్ధినిధులు కేటాయించాల్సిందిగా విన్నవించారు. రాజేంద్రనగర్ క్యాంపస్ లో నాన్ టీచింగ్ ఉద్యోగుల కోసం క్వార్టర్స్ నిర్మించాలని కోరారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నేత ృత్వంలో వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ...సరిపడా నిధులు లేక అభివ ృద్ధి కుంటు పడుతుందని సందరరేగా ఉద్యోగ సంఘాల నేతలు మంత్రికి విన్నవించారు. కాబట్టి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రత్యేకంగా 500 కోట్ల రూపాయలు అభివ ృద్ధి నిధులను కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల నేతల విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి తగిన నిధులు అందేవిధంగా క ృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు.
వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులకు హెల్త్ కార్డులు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రినీ కోరిన బోధన, బోధనేతరఉద్యోగ సంఘాల నేతలు.
వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని బోధన, బోధనేతర ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేయాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై జనవరి 5వ తేదీన సమావేశ నిర్వహిస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్న ఉద్యోగులందరికీ ఆరోగ్య కార్డులు ఇవ్వడానికి క ృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రులను కలిసిన వారిలో 'టాసా' ప్రతినిధులు డాక్టర్ కమలాకర్, డాక్టర్ రమేష్, అలాగే నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేతలు ఎస్.జయరాం, పరమేష్, సులోచన, రవీందర్ రెడ్డిలు ఉన్నారు.

# జవహర్ నగర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మాజీ తొలి మేజర్ మేకల కావ్య



**జవహర్ నగర్ డిసెంబర్ 31 (నినాదం):** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జవహర్ నగర్ ప్రజలకు మాజీ తొలి మేయర్ మేకల కావ్య శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో ప్రజలకు ఆయురారోగ్యాలు సంతోషం సకల సిరి సంపదలు ఒనకూరాలని కావ్య ఆకాంక్షించారు. అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ సబ్బండ వర్గాల ప్రగతికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. 2026లో కష్టాలను అధిగమిస్తూ అకుంఠిత దీక్షతో సుపరిపాలన కొనసాగిద్దామని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుదామని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలు ఆశించిన ఫలితాలు నెరవేరాలని ఆకాంక్షించారు.

# మారోజు వీరన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించండి


**విశ్వబ్రాహ్మణ సంఘాల కు మారోజు సోమాచారి పిలుపు.**






**జవహర్‌నగర్, డిసెంబర్31 (నినాదం):** మారోజు వీరన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా లని విశ్వబ్రాహ్మణ సంఘాలకు సోమాచారి పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణ హక్కుల సాధనసమితి( చీఫ్)మారోజు సోమాచారి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ స్థాపికుడు, దళిత బహుజన ఉద్యమ సిద్ధాంతకర్త, మారోజు వీరన్న 64వ జయంతిని ప్రజలు ప్రజాసామిక వాదులు తెలంగాణ ఉద్యమకారులు, విశ్వబ్రాహ్మణ సంఘాల శ్రేణులు ప్రతి ఒక్కరూ మండల గ్రామ జిల్లా కేంద్రాల్లో ఆయన చిత్రపటాన్ని పెట్టి ఘనంగా జయంతి ఉత్సవాలను జనవరి 1 నుండి 31 వరకు పెద్ద ఎత్తున నిర్వహించాలని, ఆయన చేసిన త్యాగ పలితాంగా సాంస్క ృతిక ఉద్యమ కార్యక్రమాల వల్లే , తెలంగాణ సిద్ధించిందని తెలంగాణ పౌరులుగా ఆ మహనీయునికి జయంతిని జరపడం మన అందరి బాధ్యత అని అన్నారు. అంతేకాకుండా ఆంధ్ర పాలకుల పరిపాలనలో జై తెలంగాణ అనడానికి భయపడే రోజుల్లో మారోజు వీరన్న తెలంగాణ మహాసభ ద్వారా లక్షలాది మందిని కదిలించి సాంస్క ృతిక ఉద్యమానికి తెర లేపారని, అసిత్వ పోరాటాల ద్వారా హక్కులను సాధించి ఆత్మగౌరవ ఎజెండాతో మేమెంతో మాకు అంత వాటా అని నినాదించారు. అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో
# పాల్గొన్న రావుల శేషగిరి గురుస్వామి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ లో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ వేడుకలలో శ్రీ విశ్వకర్మ సలహాదారులు అనుపోజి సోమేశ్ గురుస్వామి ఆధ్వర్యంలో తన సన్నిధానం స్వాములతో కలిసి శ్రీ గణపతి హోమం పూజా కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి పాల్గొన్నారు. అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయములో శ్రీ విశ్వకర్మ సలహా దారులు కాలదారి నాగేష్ గురు స్వామి, శ్రీ విశ్వకర్మ సోదరులు శ్రావణ్ గురు స్వామి సన్నిధానం స్వాములతో కలిసి రావుల శేషగిరి గురుస్వామి పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు పీట్ల మల్లేష్, జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లక్కోజి మురళీక ృష?, అధ్యక్షులు కూడిపూడి భాస్కర్, శ్రీ విశ్వకర్మ అధ్యక్షులు సింహాద్రి జోగారావు,కె. రమేష్ బాబు, జగదీష్ గురు స్వామి, డాలి రాజు గురుస్వామి, ఈశ్వర్ స్వామి, రవి గురు స్వామి, సంతోష్ స్వామి, మల్లేష్ స్వామి, రాము స్వామి, రవి స్వామి, హరి స్వామి, రాజు,చిన్న మురళి, శ్రీనివాస్, భద్రయ్య, మధు, కామేష్, చైతన్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం 1 జనవరి 2026


## రాజగృహాలో న్యూ ఇయర్ వేడుకలు...
### శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని డిసెంబర్ 31 (నినాదం):** పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మంథని పట్టణంలోని రాజగృహలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ న్యూ ఇయర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త ఏడాదిలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. అనంతరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 31,(నినాదం):** సింగరేణి ఆర్జీ–2 ఏరియాలోని ప్రైవేట్ వెహికల్ యజమాని యాకుబ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. డివిజన్ లోని ప్రైవేట్ వెహికల్స్ యజమానులు తలకొంత పోగు చేసి రూ. 50వేలను పోస్ట్ ఆఫీసులో ఫిక్సడ్ డిపాజిట్ చేసి బుధవారం యాకుబ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు పాస్ బుక్ ను అందజేశారు. ఆర్జీ–2 ప్రైవేట్ వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుందిళ్ళ నాగరాజు, ప్రధాన కార్యదర్శి పొలావేన రమేష్, ఉపాధ్యక్షులు చొప్పరి సారయ్య, కర్రీ హేమంత్, తోట సంపత్, అఫ్సర్, పిడుగు లవకుశ తదితరులు ఉన్నారు.

### ఫిర్యాదులు స్వీకరించిన
## ఎస్పీ డా. జి. జానకి షర్మిల
### -ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన
### -బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) డిసెంబర్31.(నినాదం):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 9 మంది అర్జీదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీనాకు ఘన వీడ్కోలు
### భవిష్యత్తులో మరింత ఉన్నత సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్ష




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్31.(నినాదం):** నిర్మల్ ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ మీనా ఐపీఎస్ భైంసా ఏఎస్పీ గా బదిలీ అయిన సందర్భంగా, నిర్మల్ జిల్లా పోలీస్ నూతన క్వార్టర్స్ ప్రాంగణంలో నిన్న లిజిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్‌లి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారూ "రాజేష్ మీనా ఐపీఎస్ నిర్మల్ ఏఎస్పీ గా అత్యంత నిబద్ధతతో, ప్రజలతో సాన్నిహిత్యంగా పనిచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను," అని తెలిపారు.రాజేష్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ... "ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శనం చేశారు. మేడమ్ వద్ద పనిచేయడం ద్వారా అనేక విలువైన విషయాలు నేర్చుకున్నాను. నేర్చుకున్న అనుభవాలను కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి, మరింత శ్రద్ధతో పనిచేస్తాను" అని తెలిపారు.ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందించాలి
### జిల్లా కలెక్టర్ అభిలాష



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 31 .(నినాదం):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌పేషెంట్, అవుట్‌పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర?త సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్‌రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్స సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్, 31.(నినాదం):** మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్, శ్రావణ్ రెడ్డి, అజంబిన్ యహీయా, రాము, సయ్యద్ హైదర్, నాందేడపు చిన్ను, భరత్వి, జయ్, మజార్, వినోద్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.


## రాజకీయ పార్టీ నాయకులతో మున్సిపల్ ఎన్నికలపై సమీక్ష




**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్, 31.(నినాదం):** మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు. జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. వారి ద్వారా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అప్పల గణేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సత్వరమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 31.(నినాదం):** నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్టీకేయులుగా విధులు నిర్వర్తిస్తున్న అర్హులైన పాత్రికేయులకు సత్వరమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది.జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృషా?రావు ఇచ్చిన హామీతో పాటు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో.. గత తొమ్మిది రోజులుగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది.పాత్రికేయులకు సాధ్యమైనంత త్వరగా ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొనడం, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి మాజీ అధ్యక్షుడు శ్రీహరి రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి సహకరించిన నేపథ్యంలో.. నిర్మల్ ప్రెస్ క్లబ్ తొమ్మిది రోజులపాటు నిరాటంకంగా నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు తాత్కాలికంగా విరమణ ఇచ్చింది. మరోవైపు సాధ్యమైనంత త్వరగా తమకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని మరో మారు ప్రెస్ క్లబ్ విన్నవించింది. లేని పక్షంలో తమ నిరసనలను ఈసారి మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేసింది. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన పార్టీలు, సంఘాలు, నాయకులు, బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భావన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వీర్ బాల్ దివస్ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. మూడు శతాబ్దాల క్రింద సిక్కు బాలురు చేసిన త్యాగానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా డిసెంబర్ 26వ తేదీన వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో రాణించాలని, ఎవరైనా ఆపదలో ఉంటే వారిని రక్షించేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సిక్కు బాలురు చూపించిన తెగింపు, త్యాగం, స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆచరించాలని తెలిపారు.అనంతరం పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వ్యాసరచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త శారద, సభ్యులు రాణి, మమత, సఖి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు
### - కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు యువ దళపతి నానవత్ భూపాల్ నాయక్

**దోర్నకల్/మరిపెడ డిసెంబర్ 31(నినాదం):** మహబూబాద్ జిల్లా ప్రజలు, అధికారులు,నాయకులు, శ్రేయోభిలాషులకు కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు యువ దళపతి ప్రముఖ పారిశ్రామిక వేత్త నానావత్ భూపాల్ నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరంలో కొత్త ఆలోచనలతో అడుగులేస్తూ విజయం దిశగా నడవాలన్నారు.

## రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో 2026 జనవరి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా ఎస్పి నితిక పంత్ తో కలిసి పోలీస్, రెవెన్యూ, జాతీయ రహదారులు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, రహదారులు భవనాలు, విద్య, వైద్య, కార్మిక, రవాణా, విద్యుత్, మున్సిపల్, ఆర్టిసి శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రత, రహదారి నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వాహనాల డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహన చోదకులకు వాహన వేగ నియంత్రణ, సీట్ బెల్టు/ హెల్మెట్ ధరించడం, మద్యం తాగి వాహనం నడపడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో, కళాశాలలో రహదారి భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు జాతీయ రహదారులపై ప్రమాద ప్రాంతాలను గుర్తించి వేగ నియంత్రణ కొరకు ఏర్పాట్లు చేయాలని, వాహన చోదకులకు అర్థమయ్యే విధంగా బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అంబులెన్స్ అందుబాటులో ఉండే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు తమ పరిధిలోని రహదారులలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. నెల రోజులపాటు జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎస్పి నితిక పంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు జరిగే 10 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, 2024 సంవత్సరం కంటే 2025 సంవత్సరంలో ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పోలీస్ సిబ్బంది సమన్వయం చేసుకుని రహదారి భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అజయ్ మణికుమార్, కాగజ్ నగర్ డిఎస్పి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**చింతపల్లి, డిసెంబర్ 31( నినాదం)** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య ఆధ్వర్యంలో స్వామివారి మహా పడిపూజను చంద్రమౌళి గురు స్వామి, చనమోని రాములు గురుస్వాము ల పర్యవేక్షణలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా ఆలయ గాయక బృందం తో పాటు గోవిందు యాదగిరి గురుస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య లు ఆలపించిన భక్తి పాటలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాల వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష?య్య, గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకుడు తడకమల్ల శ్రీనివాస్, గురు స్వాములు భోగరాజు మధుసూదన్, ఈరటి యాదయ్య, హెూమంతాలపల్లి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేశాయ్ ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం):** అమరచింత పట్టణంలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారందేశాయి ప్రకాష్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశాయిప్రకాష్ రెడ్డి మాత ృమూర్తి దేశాయ్ అనసూయమ్మ, లిఫ్ట్ అధ్యక్షురాలు సౌజన్యరెడ్డి, అమరచింత ఎస్సై స్వాతి లు పుర ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేసిఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు.దేశాయి మురళీధర్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు దుప్పట్లు,పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 1 జనవరి 2026



# గడిచిన ఏడాదంతా రాజకీయ చదరంగమే!

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు స్పష్టంగా ఆధిపత్య పోరు
## బీఆర్ఎస్‌కు కొంతమేర కలిసొచ్చిన కాలం




**కోదాడ/నినాదం:** 2025 సంవత్సరం ఆది నుంచి డిసెంబర్ వరకు రాజకీయ చదరంగం కొనసాగుతుంది అధికార కాంగ్రెస్ పార్టీలో పార్టీ రథసారథులను నియమించినప్పటికీ కాంగ్రెస్ అంతర్గత పోరు, సర్పంచ్ ఎన్నికల్లో ఆధిపత్య పోరు స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ అధిష్ఠానం మాట తప్పిందని ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే ముఖ్యమంత్రి పై వేదికలతో సంబంధం లేకుండా విమర్శ బాణాలు సంధించారు. 2023 సంవత్సరంలో ఎమ్మెల్యే ఎలక్షన్లో వచ్చిన ఫలితాలు పూర్తిగా నిరాశ కలిగించిన సర్పంచ్ ఎన్నికలకు బీఆర్ఎస్ కు కొంతమేర కలిసి వచ్చాయి. ఈ ఏడాది బీజేపీ జిల్లా అధ్యక్షునిగా నాగం వర్షిత్ రెడ్డిని ప్రకటించినప్పుడు పార్టీలో ఉన్న సీనియర్లు విభేదించడం కార్యాలయంలో ఆ పార్టీ పెద్దల దగ్గర ధర్నా చేసి నిరసన తెలపడం చర్చానీయాంశంగా మారింది. ఆ పార్టీలో సీనియర్ జూనియర్ల గొడవ ఇంకా కొనసాగుతూనే ఉంది .ఆ పార్టీ పెద్దల దగ్గర పంచాయతీ ఉన్నట్లు తెలుస్తుంది.

**రెండు పథకాలకు అంకురార్పణ..**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి 2025లో ఐదు సార్లు పర్యటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండు పథకాలకు ఉమ్మడి జిల్లాలోని అంకురార్పణ జరిగింది. ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో అమలు జరుగుతున్న సన్నబియ్యం పథకాన్ని హుజూర్ నగర్ లో మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో అంకురార్పణ జరిగింది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో పది సంవత్సరాలుగా జారీ కాని నూతన రేషన్ కార్డుల ప్రక్రియను నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తూ పున ప్రారంభించారు.

**కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీలోఆధిపత్య పోరు కొనసాగుతూనే ఉంది. భువనగిరి జిల్లా అధ్యక్షునిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా గుడిపాటి నర్సయ్య , నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షునిగా పున్న కైలాష్ నేతను ప్రకటించారు. సూర్యాపేట జిల్లాలో ఆశించిన వారికి దక్కలేదు. నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుచరులకు దక్కుతుందని ఆశపడి భంగపడ్డారు. దీంతో నల్లగొండ జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుత పార్టీ అధ్యక్షునికి సఖ్యత లేదని ఒకరి మీద ఒకరు ముఖ్యమంత్రిగా ఫిర్యాదు చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. నిత్యం నల్లగొండ, తుంగతుర్తి హుజూర్ నగర్ నకిరేకల్, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో కొత్త పాత కార్యకర్తల పంచాయతీ కొనసాగుతుంది. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అధ్యక్షునిగా పనిచేసిన శంకర్ నాయక్ పార్టీ సేవలు గుర్తించి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టింది. అయినప్పటికీ మిర్యాలగూడ నియోజకవర్గంలో అ పార్టీ ఎమ్మెల్యే కు ఎమ్మెల్సీకి మధ్య వర్గ పోరు ఉందని చర్చ సాగుతుంది.

**బీఆర్ఎస్ కు అంతంత మాత్రమే కలిసొచ్చిన కాలం..**
2023 సంవత్సరంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీగాఓటమి చవిచూసిన బీఆర్ఎస్ 12 స్థానాల్లో కేవలం ఒక్క సూర్యాపేట స్థానం దక్కించుకున్న మాదిరిగానే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించలేదు. 2025 సంవత్సరం టిఆర్ఎస్ కు అంతగా కలిసి రాలేదని చెప్పవచ్చు.

**కమలనాదుల కుమ్ములాటలు.**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ సర్పంచుల ఎన్నికల్లో కమలం వికసించకపోయినప్పటికీ పార్టీలో కుమ్ములాటలు కొనసాగుతూనే ఉన్నాయి. నల్లగొండ పార్టీ అధ్యక్షుని ఎంపిక మొదలుకొని, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో కూడా వర్గ పోరు ఆధిపత్య పోరు తో కుమ్ములాటలు జరిగి. ఆ పార్టీ వ్యవహారాలు రచ్చకు ఎక్కాయి. ప్రస్తుతం ఆ పార్టీ అంతర్గత పోరు పార్టీ పెద్దల దగ్గర కొనసాగుతున్నట్లు చర్చ సాగుతుంది.

**కొలువు దీరిన పల్లె రథసారథులు...**
రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పాలకవర్గాలు లేక ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలతో సతమతమైన పల్లెలకు ఈ ఏడాది రథసారథులు ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు కోటి ఆశలతో కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పంచాయతీలకు రావలసిన నిధులను విడుదల చేయకపోవడంతో వాటికోసం ఎదురు చస్తున్నారు. నల్లగొండ జిల్లాలో మూడు గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగలేదు.

**పదవీ కాలం ముగిసి 11 నెలలు..**
ఉమ్మడి జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. నకరేకల్ మినహాయించి 18 మున్సిపాలిటీ పాలకవర్గాల పదవీ కాలం ముగిసి 11 నెలలు దాటింది. 2020 జనవరి 22వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. 25వ తేదీన ఫలితాలు వెలువడ్డాయి. అదే నెల 28వ తేదీన పాలకవర్గాలు కొలువుదీరాయి. వాటి పదవీ కాలం ఈ ఏడాది జనవరిలో 27వ తేదీతో ముగిసింది. అప్పటి నుంచిమున్సిపాలిటీలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. పాలకవర్గాలు లేక పోవడంతో మున్సిపాలిటీల్లో నిధుల సమస్య తప్పడం లేదు. మున్సిపాలిటీలకు 40:30:30 నిష్పత్తిలో 'అమృత్2.0' వంటి పథకాల కింద రావాల్సిన గ్రాంటు, ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు.

# గొల్లపల్లి రిజర్వాయర్‌కు వ్యతిరేకంగా రైతులు ధర్నా



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 31 (నినాదం) :** గొల్లపల్లి రిజర్వాయర్ కు వ్యతిరేకంగా బుధవారం అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో ఏదుల మండలంలోని గొల్లపల్లి, చీర్కపల్లి, చెన్నారం గ్రామాల రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ ఏదుల వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ ప్రాజెక్ట్ అందుబాటులో ఉందని, డి5 కాలువలు 100ఫీట్ల దూరంలో 8కెనాల్ ను ఆనుకొని ఉన్నాయని చెప్పారు. కొంచెం ముందుకు తూము ద్వారా లింకు కలిపితే ఘనపూర్ కెనాల్, బుద్ధారం కెనాల్ కు నీళ్లు ఇవ్వవచ్చని, ఇంత మంచి రిజర్వాయర్ పెట్టుకొని భూములు పోయే పనులు ఎందుకు చేస్తున్నారని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే వచ్చిన తర్వాత గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ ను ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ రిజర్వాయర్ పెడితే మూడు గ్రామాల రైతులకు సంబంధించిన దాదాపు 1200 ఎకరాల భూములు కోల్పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ నష్టం వాటిల్లకుండా ఆలోచించి ఏదుల రిజర్వాయర్ తూము (ఓటి) పెట్టడంతో వేల ఎకరాలకు నీళ్లు పారించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు, పాన్ గల్ మండలంలోని గ్రామాలకు, వనపర్తి నియోజకవర్గం లోని గోపాల్ పేట, ఘణపూర్ రిజర్వాయర్, బుద్ధారం బ్రాంచ్ కాలువలకు నీళ్లు పారుతాయని వివరించారు. ఇక్కడ రైతులకు భూములు చాలా తక్కువగా పోతాయని, అవి ఇవ్వడం కోసం మూడు గ్రామాల రైతులు సిద్ధమని, గొల్లపల్లి రిజర్వాయర్ తో ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లుతుందని, ఇందుకోసం దీనిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దొడ్ల ఇందిర, దొడ్ల రాములు, విజయ్ మోహన్, అబ్దుల్ మహమూద్, కళ్యాణ్, ప్రసన్న, గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, రమేష్ యాదవ్, అఖిలపక్ష నాయకులు అర్జున్ రావు, జానయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, రాములు, తలారి కురుమయ్య, జెట్టి రాములు, గొల్ల బుడ్డయ్య, చంద్రకళ, రేణుక, అజయ్, గడ్డి గోపుల కురుమయ్య, గడ్డి గోపుల మహేష్, దొడ్ల నాగరాజు, సుబ్బా రెడ్డి, ఉత్తరెడ్డి, దొడ్ల స్వామి, బంకల కళ్యాణ్, స్వామి, ఉప్పరి వెంకటయ్య, నితీష్ పానుగంటి తదితరులు పాల్గొన్నారు.




# కొత్తకొండ ఆలయ హుండీ ఆదాయం 8లక్షల 68 వేలు



**భీమదేవరపల్లి డిసెంబర్ 31 (నినాదం) :** దేవదాయ ధర్మాదాయ శాఖ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండ భీమదేవరపల్లి మండలం హనుమకొండ జిల్లా నందు ఈరోజు హుండీ విప్పి లెక్కించడం జరిగినది ఐదు నెలల 15 రోజుల హుండీ ఆదాయం నోట్లు రూ: 8,04,270 నాణెములు రూ: 64,472 మొత్తము రూ: 8,68,742 వచ్చినవి యూనియన్ బ్యాంకు లో జమ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ హనుమకొండ డివిజన్ పరిశీలకులు అనిల్ ,ఆలయ ఈవో పి కిషన్ రావు,గ్రామ సర్పంచ్ సిద్ధమల్ల రమా రమేష్ ఉప సర్పంచ్ తాళ్లపల్లి యాదగిరి మరియు వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రముఖులు పెద్దలు ప్రజలు భక్తులు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి వారు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటాం

### వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ



**మునుగోడు, డిసెంబర్ 31 (నినాదం):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో, ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని ఆ గ్రామ వార్డు సభ్యుడు, ఆనగంటి కృష్ణ అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు, పెన్నులతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేటు వ్యవస్థను అరికట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ప్రభుత్వ పాఠశాలల్లో మన పిల్లల భవిష్యత్తుకు పునాది అని, అందులో చదువుకున్న విద్య చాలా గొప్పదని, ప్రైవేటు పాఠశాలల్లో నేర్పించే విద్య కంటే ప్రభుత్వ పాఠశాలలో నేర్చుకునే విద్య చాలా గొప్పగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు, వార్డు సభ్యులు కొండూరి మాధవి,బత్తుల శేఖర్,గోసు కొండ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ఆదే సత్యనారాయణ, ఉయ్యాల సోమయ్య, నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ చారి, రాజేందర్ రెడ్డి, రాము, శ్రీనివాసు, మల్లయ్య పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన.. ప్రగతి పథాన!

## పాలేరు నియోజకవర్గ సర్పంచులకు మంత్రి పొంగులేటి ఆత్మీయ నీరాజనం
## గెలిచిన వారే కాదు.. ఓడిన వారూ నా దృష్టిలో సర్పంచులే..
## రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు
## అధికారం పోయినా విర్రవీగితే విజ్ఞత నేర్పుతాం : విపక్షాలకు మంత్రి హెచ్చరిక!




**పాలేరు డిసెంబర్ 31 ( నినాదం) :** పాలేరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన ప్రజా చైతన్యం స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించింది. ఈ విజయం అహంకారానికి తావు ఇవ్వకూడదు.. బాధ్యతను గుర్తు చేయాలి. గెలిచిన సర్పంచులు ప్రజల కష్టాల్లో తోడుండాలి. ఎన్నికల్లో గెలిచిన వారే కాదు, స్వల్ప తేడాతో ఓడిన వారు కూడా నా దృష్టిలో సర్పంచులే. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్.ఆర్. గార్డెన్స్‌లో పాలేరు నియోజకవర్గ నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల 'ఆత్మీయ సన్మాన సభ' అట్టహాసంగా జరిగింది. కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులతో పాటు మిత్రపక్షాల నుంచి ఎన్నికైన వారికి మంత్రి పట్టువస్త్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సభలో మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 134 పంచాయతీల్లో సుమారు 70 శాతం



కాంగ్రెస్ మద్దతుదారులు జయకేతనం ఎగురవేయడం శుభపరిణామన్నారు. మనలో మనకు ఉన్న చిన్నపాటి విభేదాల వల్ల కొన్ని చోట్ల ఇద్దరు ముగ్గురు పోటీ పడటంతో స్వల్ప తేడాతో సీట్లు చేజారాయి. అయినప్పటికీ, పదేళ్ళు ఏలిన వారు నేడు వేళ్ల మీద లెక్కపెట్టే స్థాయికి పడిపోయారంటే ప్రజలు ఎవరి వైపు ఉన్నారో స్పష్టమైంది,అని విశ్లేషించారు. రాబోయే ఎంపిటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే తరహా మెరుగైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం సాయం లేకున్నా, రాష్ట్ర ప్రభుత్వమే రూ. 22,500 కోట్లతో ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. పాలేరుకు తొలి విడతలో 3,500 ఇళ్లు కేటాయించాం. గత 20 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ రెండేళ్లలో ప్రతి గ్రామంలో కంటికి కట్టినట్లు చూపించాం. సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్లు, అగ్రికల్చర్ కనెక్షన్లతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదవాడి ప్రభుత్వంగా గుర్తింపు పొందాం" అని వివరించారు. ప్రతిపక్షాల తీరుపై మంత్రి నిప్పులు చెరిగారు.గత ప్రభుత్వం కేవలం మాటలతో, ఊహలతో కాలక్షేపం చేసింది. అధికారం పోయినా అహంకారం తగ్గని కొందరు నాయకులకు కాలమే బుద్ధి చెబుతుంది. మాది కక్షపూరిత ప్రభుత్వం కాదు.. కానీ విర్రవీగితే సహించేది లేదు" అని హెచ్చరించారు. నాయకులు ప్రజలకు దూరం కావొద్దని, ప్రభుత్వం చేస్తున్న పనులను గడపగడపకూ వివరించాలని దిశానిర్దేశం చేశారు. 2025లో తీపి జ్ఞాపకాలు చూశామని, 2026లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో మరిన్ని సంతోషాలు నిండాలని మంత్రి గారు ఆకాంక్షించారు. ఎంపీ రఘురాం రెడ్డి గారు మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని సర్పంచులు నిలబెట్టుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి పొంగులేటి గారితో కలిసి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పాలేరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ



**కొత్తగూడెం, డిసెంబర్31(నినాదం) :** శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరం ఎదురైన కష్టాలను వెనుకబెట్టి, నూతన ఆశయాలు, నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత కష్టపడి చదువులో, ఉపాధిలో ముందడుగు వేయాలని సూచించారు. మహిళలు స్వావలంబన దిశగా మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలంతా ఐక్యతతో పనిచేయాలని, పరస్పర సహకారం, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగితేనే సమాజం ప్రగతి సాధిస్తుందని కొల్లు పద్మ అన్నారు. కొత్త సంవత్సరం ప్రతి ఇంట చిరునవ్వులు నింపి, రైతులకు మంచి పంటలు, యువతకు ఉద్యోగ అవకాశాలు, వృద్ధులకు భరోసా కలిగించే సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు.. శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ రమేష్‌బాబు, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. భగవంతుని ఆశీస్సులతో కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులు బల్లా మహేందర్, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, అడిషనల్ పి.పి. ఎం.డి.రఫీక్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్, మంగళంపల్లి రాజ్ కుమార్, రత్నం కిరణ్, ప్రియాంక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే శిక్ష తప్పదు

### జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హెచ్చరిక





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన శిక్ష తప్పదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ హెచ్చరించారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లాలోని శ్రీరంగాపూర్, వీపనగండ్ల మండలాల్లోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను, రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీపనగండ్ల మండలం గోపాల్ దిన్నె ధాన్యం కొనుగోలు కేంద్రంలో (పిపిసి) అక్రమాలు జరుగుతున్నాయన్న వార్తలపై అదనపు కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయిన వ్యక్తిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఈ విషయంలో సంబంధిత సబ్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి కేసు నమోదు చేసి విచారణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు నష్టం కలిగిస్తూ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారిని జైలుకు పంపిస్తాం అని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని తేమ శాతం పరీక్షించిన వెంటనే తూకం వేయాలని సూచించారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు సకాలంలో జమ అయ్యేలా ఇన్చార్జిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శ్రీరంగాపూర్ మండలం కంబాలాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్లును సందర్శించి మిల్లులోని సౌకర్యాలను, ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించి మిల్లు యజమానులకు సీఎంఆర్, ధాన్యం దించుకోవడంపై తగిన సూచనలు చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, రెవెన్యూ సిబ్బంది, సెంటర్ ఇన్చార్జిలు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 1 జనవరి 2026


## ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పంచరెడ్డి శ్రీకాంత్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా పంచరెడ్డి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ప్రెస్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వాగ్మారే సుభాష్, కోశాధికారిగా బి.రాజు, ఆర్గనైజర్ సెక్రటరిగా బొచ్చ రాజులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బైస సంగీత, సతీష్ గౌడ్, జె. గోవిందరాజ్, సంయుక్త కార్యదర్శి సురేష్, రవీందర్ నాయక్, ఎస్ ఆంజనేయులు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా సితారే క ృష? , పబ్బ భూమేష్,నరేంద్ర స్వామి, భాస్కర్ గౌడ్, దేశ్ ముఖ్ సందీప్, కొట్టూర్ సుదర్శన్, రవి చరణ్ రెడ్డి, తాళ్ళ శ్రీధర్,. ప్రీతం రెడ్డి,ఆడెపు శ్రీనివాస్, జైపాల్, సందీప్ గౌడ్, కొక్కు రవికుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందరరేగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తమ కార్యవర్గం జర్నలిస్టుల సంక్షేమం కోసం , స్థలాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యవర్గ సభ్యులందరం ఒకే తాటిపై ఉండి జర్నలిస్టులకు ఉన్న సమస్యలపై ముందుకు వెళ్దామని సీనియర్ జర్నలిస్టుల సలహాలు సూచనలతో ముందుకు సాగుతామని అన్నారు. నూతన కార్యవర్గంపై నమ్మకం ఉంచాలని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని తెలిపారు.

## శ్రమజీవుల నూతన సంవత్సర స్వాగత వేడుకలు



**కోదాడ/నినాదం:** చెమట చుక్కలే ముత్యాలై,మట్టితో మమేకమై నిలిచే పాదాలు.....ఎండా వాన తేడ లేక భూమికి ఊపిరి పోసే శ్రమజీవులు ....పచ్చని నాట్ల మధ్య కాలానికి కేక్ కట్ చేసి....నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ అరుదైన వేడుకలు అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన మేళ్లచెరువు చంద్రకళ వరి నాటు వేసే గ్రూప్ (ముఠా)రైతు రామినేని. వెంకటనారాయణ పొలంలో నిర్వహించారు..

### ప్రజలకు 2026

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మల్హర్ డిసెంబర్ 31(నినాదం):** 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుతూ కాలప్రవాహంలో ఎదురొచ్చే మంచి, చెడులను కష్ట, సుఖాలను సమానంగా స్వీకరించేఓర్పుని అలవర్చుకుంటూ ఆశావహ ద ృక్పథంతో తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని కోరారు. ఆశతో జీవించడమే జీవిత పరమాత్మమని ప్రజలందరికి మంచి జరుగుతుందనే ఆశతో జీవించలి. నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని .మేధావులకు, కవులు, కళాకారులు,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం

## కాశ్మీర్‌లో మంచుదుప్పటి

**శ్రీనగర్, డిసెంబర్ 31(నినాదం):** జమ్ముకశ్మీర్ లోని కశ్మీర్ లోయ లో మంచు దుప్పటి పరుచుకుంది. కశ్మీర్ వ్యాలీలోని ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ అయిన సోనామార్గ్‌లో తెల్లటి దూది వెదజల్లినట్టుగా మంచు పరుచుకున్నది. దాంతో కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ అందంగా, ఆహ్లాదకరంగా, అదుతేంగా కనిపిస్తున్నాయి. ఆ సుందర ద ృశ్యాలను టూరిస్టులకు కనువిందు చేస్తున్నాయి. కశ్మీర్ వ్యాలీలో పగటి ఉషో?గ్రతలు పడిపోవడంతో గత కొన్ని రోజుల నుంచి మంచు విపరీతంగా కురుస్తున్నది. సన్నని దూది పింజాల్లా రాలుతున్న మంచును యాత్రికులు తెగ ఎంజాయ్ చేస్తున్నారు. కశ్మీర్ వ్యాలీ పరిసరాలన్నీ తెల్లని మంచు పరుచుకోవడంతో అక్కడి వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. ఆ మంచు ద ృశ్యాలను సోషల్ విరీడియాలో పలువురు పర్యాటకులు పంచుకున్నారు.

## హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

### అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ పిలుపు

**గౌహతి, డిసెంబర్ 31(నినాదం):** జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో ఆపవద్దని, కనీసం ఇద్దరిన్కైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా విరీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీల్కైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.

## అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

### అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

**హన్మకొండ,డిసెంబర్31(నినాదం):** మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు ద్వీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే నిద్రమత్తులో ఎక్సైజ్ కానిస్టేబుల్

**-నేలకొండపల్లిలో వైరలవుతున్న ఫొటోలు, వీడియోలు**

**-చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల డిమాండ్**



**పాలేరు డిసెంబర్ 31( నినాదం):** ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు నేనే రాజు,నేనే మంత్రి అంటూ కుర్చీలోనే కునుకు తీస్తున్నారు.ప్రజలకు జవాబుదారీతనంతో,పారదర్శకంగా విధులు నిర్వహించాల్సింది పోయి పట్టపగలే హాయిగా నిద్ర పోతున్నారు.నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సెంట్రీ విధులు నిర్వహిస్తున్న ఓ మహిళ ఎక్సైజ్ కానిస్టేబుల్ విధులను విస్మరించి విధి నిర్వహణలోనే నిద్రలోకి జారుకున్న తీరు చర్చనీయాంశంమైంది.అక్రమ మద్యం ఉత్పత్తి,మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం,మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాల్సిన ఆబ్కారీ శాఖ అధికారులు విధుల్లో ఉదాసీనంగా వ్యవహరించడం పై ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**నిద్ర మత్తు వదిలేనా..!**

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సెంట్రీగా విధులు నిర్వహించాల్సిన బాధ్యత కలిగిన ఎక్సైజ్ కానిస్టేబుల్ నిద్ర పోతున్న వీడియో,ఫొటోలు వైరల్ గా మారాయి.ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సెంట్రీగా(పహరా) విధులు నిర్వహించే సమయంలో సదరు ఉద్యోగి నిద్రపోకుండా మేల్కొని ఉండాలి.కార్యాలయంతో పాటుగా సంబంధిత ఆస్తులను తప్పనిసరిగా న ం ర క్ష ిం చాలి. ప్ర దే శ ం లో ని అనుమానాస్పద కదలికలను గమనిస్తూ పట్టుబడిన గంజాయి,గుడుంబా,అక్రమ మద్యం రవాణా వాహనాలు,ప్రభుత్వ వాహనాలు,కార్యాలయ రికార్డులను కాపాడాలి.కానీ ఇవేమీ పట్టని ఎక్సైజ్ కానిస్టేబుల్ కులాసాగా నిద్ర మత్తులోకి జారుకున్నారు.ఏదైనా జరగరానిది జరిగి ప్రభుత్వ,పట్టుబడిన వాహనాలను తస్కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారనేది అంతుచిక్కని ప్రశ్న.ప్రభుత్వం నుండి వేల రూపాయలను వేతనంగా అందుకుంటూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్యాలయంలోనే మొద్దు నిద్రపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి బీబిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్అక్రమ మద్యం,గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరాను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ శాఖ ఉద్యోగులే పట్టపగలు కార్యాలయంలో నిద్ర పోవడం విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడమేనని బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తెలిపారు.జిల్లా ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఇంట సంతోషమే నా లక్ష్యం

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంతి నగర్ సర్పంచ్ అజ్మీరా లైలా**



**కొత్తగూడెం, డిసెంబర్31(నినాదం):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నగర్ సర్పంచ్ అజ్మీరా లైలా గ్రామ ప్రజలందరికీ హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమ ృద్ధిని అందించాలని ఆమె ఆకాంక్షించారు.గత సంవత్సరం ఎదురైన కష్టాలు, సవాళ్లను వెనక్కి నెట్టి, నూతన ఆశయాలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగాల్సిన సమయం ఇదని ఆమె అన్నారు. గ్రామాభివ ృద్ధి అనేది ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రజలందరి సహకారం, భాగస్వామ్యంతోనే ప్రశాంతి నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మహిళలు స్వావలంబన సాధించేలా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నిరంతరం క ృషి చేస్తామని స్పష్టం చేశారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంట చిరునవ్వు కనిపించాలనే లక్ష్యంతో, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అజ్మీరా లైలా భరోసా ఇచ్చారు. కొత్త సంవత్సరం ప్రశాంతి నగర ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి, ఐక్యత, సౌభ్రాత ృత్వంతో ముందుకు సాగే సంవత్సరం కావాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి



**చింతపల్లి, డిసెంబర్ 31 (నినాదం)** ప్రస్తుత సమాజంలో యువత స్వయంక ృషితో ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో దేవరకొండ భరత్ అనే యువకుడు నిర్వహిస్తున్న ఫర్నిచర్ షాపును బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ యువత స్వయ ఉపాధి కల్పించుకొని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, వార్డు సభ్యులు చెత్త పెళ్ హరిప్రసాద్, ఎండి .అబ్బాస్, ఎండి. జాఫర్, గునుకుల నరేష్ , మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జహంగీర్, మాజీ గ్రామ ఉపసర్పంచ్ ఎస్ కే .సలీం పాషా, గూడెల్లి కోటేష్, కొప్పుల రామక ృష?, పాల్వాయి కార్తీక్, కొప్పుల శ్రీనాథ్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్




**మహదేవపూర్ డిసెంబర్ 31, (నినాదం)** జనవరి 2వ తారీకు నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్నామని ఎస్సై పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో మొదటి బహుమతి 20వేలు, రెండవ బహుమతి 10వేల రూపాయల నగదు బహుమతి తో పాటు ట్రోఫీలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంటులో మండలాలకు చెందిన 11 టీమ్స్ క్రీడాకారులు, ఒక పోలీస్ టీం పాల్గొంటుందని తెలిపారు.క్రికెట్ అభిమానులు ప్రజలు యూత్ అందరూ పాల్గొని ఈ టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సర్పంచ్ స్పందించారు.. వీధి దీపాలు వెలిగించారు



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 31 (నినాదం) :** ఎన్నో ఏండ్లగా విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేని కాలనీ, ఎవరు వస్తారు సమస్య పరిష్కరిస్తారనిఎదురుచూస్తున్న తరుణంలో సర్పంచ్ స్పందించారు. సమస్య పరిష్కరించారు.గోపాల్ పేట మండల కేంద్రంలోని 4వ వార్డు చంద్రయుని గడ్డ కాలనీలో ఎన్నోఏళ్లుగా కరెంటు స్తంభాలు, వీధిదీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.నూతనంగా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కర్రోళ్ళ స్వప్న భాస్కర్ సమస్యను గుర్తించారు. వెంటనే స్పందించి ప్రజలకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. బుధవారం కర్రోళ్ళ స్వప్న భాస్కర్ చాంద్రాయుని గడ్డకాలనీకి స్వయంగా వెళ్లి అక్కడ అవసరం ఉన్నచోట్ల విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. వెంటనే వీధి దీపాలు అమర్చి విద్యుత్ సమస్యను పరిష్కరించారు.దీంతో కాలనీ ప్రజలు సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ కు క ృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట వార్డు సభ్యులు పోతురాజు గోపాల్, పోతురాజు రాములు, యాప చెట్టు దేవన్న తదితరులు ఉన్నారు.

## గట్టుప్పల్ తాహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**మునుగోడు, డిసెంబర్ 31 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, గట్టుప్పల్ మండల పరిధిలోని. వివిధ గ్రామాలకు తాహసిల్దార్ కార్యాలయంలో, కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల ఎమ్మార్వో రాములు ఆధ్వర్యంలో నూతన సర్పంచుల సమక్షంలో పంపిణీ చేశారు. గట్టుపల్( 9) అంతంపేట (7) వెల్మకనే (7) తేరటి పల్లి (2) రామాపురం (3) మొత్తం కలిసి 28 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరిగిందని ఎమ్మార్వో రాములు తెలిపారు. వారు మాట్లాడుతూ,ఏ గ్రామానికి అయితే కళ్యాణ లక్ష్మి చెక్కులు వచ్చినయో ఆ గ్రామపంచాయతీ సర్పంచ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు. సర్పంచులు మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డలకు కొండంత అని ప్రభుత్వం ఇస్తున్న ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కోరారు. ఈ కార్యక్రమంలో, గట్టుప్పల్ ఎమ్మార్వో రాములు,గట్టుప్పల్ సర్పంచ్ నామ జగనాదం, వెల్మకన్నె సర్పంచ్ రావుల రమేష్, అంతంపేట సర్పంచ్ చందా వెంకటేశం, నామపురం సర్పంచ్, మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్రంలో యానిమల్ కంటింజెంట్

**న్యూఢల్లీ, డిసెంబర్ 31(నినాదం):** గణతంత్ర దినోత్సవంలో ఈయేడు జంతువుల పరేడ్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ మేరకు కొత్తంగా ప్రయోగం చేయబోతున్నారు. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో వచ్చే ఏడాది జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతులో ఈసారి ఓ అరుదైన కంటింజెంట్ చేరనుంది. గణతంత్ర దినోత్సవ పరేడ్ లో తొలిసారిగా యానిమల్ కంటింజెంట్ ను తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడిరచాయి. రీమౌంట్ అండ్ వెటర్నరీ కార్ప్స్ విభాగానికి చెందిన శిక్షణ పొందిన జంతువులను ఈ కవాతులో ప్రదర్శించనున్నామని అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత సవాళ్లతో కూడిన సరిహద్దుల వద్ద భద్రత కోసం సైనికులు ఉపయోగించే బాక్ట్రియన్ జాతికి చెందిన రెండు ఒంటెలు, నాలుగు గుర్రాలు, నాలుగు డేగలు, పది స్వదేశీ జాతి ఆర్మీకి చెందిన జాగిలాలు, ఇప్పటికే సేవల్లో ఉన్న మరో ఆరు జాగిలాలు ఈ బ ృందంలో ఉన్నాయి.

## యూరియా కష్టాలపై పట్టింపులేని ప్రభుత్వం

**-రైతులను ఆదుకోవడంలో సిఎం రేవంత్**

**-మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు**

**నల్లగొండ,డిసెంబర్31(నినాదం):** రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు గుప్పించారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర?నాతీతమని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలంలో పార్టీ స్థానిక నేతలతో కలిసి ఆయన విరీడియాతో మాట్లాడారు.ఈ సందరరేగా సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. పొంకనాల రేవంత్‌రెడ్డి యాప్ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యాప్ వాడటం తెల్వక రైతులు ఇబ్బందులు పడుతున్నరని చెప్పారు. యాప్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాకు బదులు ఒక బస్తా మాత్రమే ఫీడ్ చేసుకునేలా సెట్ చేశారని ఆరోపించారు. పోనీ ఒక బస్తా అయినా తీసుకుందామని, యాప్‌లో ఫీడ్ చేయించుకుని ఎరువుల దుకాణానికి వెళ్తే.. అక్కడ స్టాక్ లేదని చెబుతున్నారని విమర్శించారు.యాప్‌లో స్టాక్ చూపిస్తున్నదని, స్టోర్‌కు మాత్రం యూరియా రాలేదని ఎరువుల దుకాణదార్లు జవాబిస్తున్నారని భగత్ చెప్పారు. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంవల్లే రైతులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు యాప్‌లను తీసేసి రైతులకు మునుపటిలాగే నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జనగామలో రోడ్డు ప్రమాదం

**-విజయవాడకు చెందిన వ్యక్తి మృతి**

**జనగామ,డిసెంబర్31(నినాదం):** జనగామ సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సవిరీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మ ృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. వడిచెర్ల సవిరీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ఉన్న విజయవాడ చెందిన సయ్యపురాజు విష?వర్ధన్ అలియాస్ బబ్లు(32) అక్కడికక్కడే మ ృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా జనగామ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని జనగామ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామంలో పారిశుద్ధ్యానికి శ్రీకారం

### సర్పంచ్‌తో కలసి చీపురు పట్టిన జనం

**హన్మకొండ,డిసెంబర్31(నినాదం):** గ్రామాభివ ృద్ధిలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తూ గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు నడుం బిగించారు. ఊరంత చీపురు పట్టి వీధులు, రోడ్లు శుభ్రం చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో బుధవారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు ఊరంత ఊడ్చి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల అధికారులు సైతం భాగస్వాముల్కై కదిలారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలు, సరికొత్త సంస్కరణలతో గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తామని సర్పంచ్ రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, ఎంపీవో అప్జల్ పాషా, ఉపసర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.